# జీవితం జివించటానికే కాని?....

రచన: శ్రీ రఘురాం

'రఘూ బాగున్నావా!'

వెనుదిగిరి చూశాను ... వెనుక సీట్లో కూర్చున్న స్త్రీ పదేళ్ల బ్బాయిని పలుకరిస్తోంది. ఆ పిలుపు విని ఎన్నాళ్ళయిందో నాకే తెలియదు. ఆ పిలుపులో యేదో మాధుర్యమే వుంది. ఏదో మమత దాగి వుందేమో...ఏదో పూర్వజన్మ బంధ మిమిడి యుందేమో మళ్ళీ పరీక్షగా ఆ స్త్రీ వేపు చూడకుండా వుండలేకపోయాను ... కాని రూపంలో మనోరమకు ఆమెకు పోలికలేలేవు! గొంతు మాత్రం ఎంతో హాయిగా, వేయి వీణాతంత్రులమేళ్రలా నా 'రమ' గొంతులా వుంది. రఘు అంటే తనకెంత యిష్టమో, మాటి మాటికి పిలుస్తూనే మాట్లాడుతుంది. ఎందుకో ఆమెతో పరిచయంచేసుకొని ఆమె చాలసేపు మాట్లాడాలనుకున్నాను. కాని యింతలో ఆమె దిగే స్టేషనే వచ్చేసింది.

'వస్తాను రఘూ! వుత్తరాలు రాస్తూ వుండు! మర్చిపోకేం!' అంటూ చకచకా దిగిపోయింది...నిజంగా అదే మాటలు ... అదే నడక...ఆమె వెంటే దిగిపోదామనిపించింది, ఎందుకో దిగలేకపోయాను ... ఆమె కనిపించినమేర అలాగ జాలు పట్టుకుంటూ నిలబడిపోయాను. టికెట్ కలెక్టర్ టిక్కెట్టు అని అడిగినంతవరకు!

మళ్లీ సీట్లో కూర్చున్నాను ... మనసు ఏమీ బాగులేదు ... ఆ అబ్బాయి వేపు చూశాను ముఖంలో నిండుతనం, తొణికిసలాడుతోంది. పలకరించాను...

'బాబూ! ఎక్కడికి వెళ్తున్నావు!' ఆప్యాయతగా అడిగాను.

'మా మామయ్యగారింటికి బెజవాడ వెళ్తున్నాను ... ' నా ముఖంలోకి చూస్తూ అన్నాడు.

'ఒక్కడివే వెళ్తున్నావా!!...

'మా మామయ్య స్టేషన్‌కు వస్తారండి...'

మా సంభాషణ విని కంపార్ట్‌మెంటులోని వాళ్ళందరి దృష్టి బాబుమీదే పడింది. ఎందుకో బాబు భయపడుతున్నాడు...

'బాబూ...' యిప్పుడు దిగినావిడ నీకేమౌతారు!

'పిన్ని......' బాబు ముఖ కవలికలు మారుతున్నాయి!!

'మీ పిన్ని పేరు...' ఒళ్ళు తెలియకుండా యీ ప్రశ్న వేశానేమోఅనిపించింది. బాబు కంటినుండి నీళ్ళు గిర్రున తిరిగాయి... ఒణికిపోతున్నాయి బాబు పెదవులు...

'అదేంటి బాబూ ... అలా యేడుస్తున్నావు...ఏం నామీద కోపమొచ్చిందా... మరేమీ అడగనులే ... వద్దు బాబూ ... ' అంటూ రుమాలుతో కళ్ళు తుడిచాను...

'ఎంత పిరికివాడవయ్యా...' ఎదురుగా కూర్చున్న వ్యక్తి అనేశాడు. బాబు నోదార్చుతూ! ఎక్కడివీమాటలు!! ఎందుకో

నాలో యేదో శక్తి విజృంభించింది. ఎవరి వీ మాటలు...ఎంత చక్కగా వృత్తాలు రాసి, నా అయిదు సంవత్సరాల ఇంజనీరింగు చదువులో ఉత్సాహపరిచి నాకు జీవాన్నిచ్చి, సెలవుల్లో నన్ను మురిపిస్తూ యేడిపించిన రమ మాటలేనా!!' అనుకున్నాను ఎంతో బాధపడుతూ!

ఏదో గుర్తుకొచ్చింది...!

'రఘూ! నీవు వట్టి పిరికివాడివోయ్! నీలో దాగియున్న ధైర్యాన్ని బయటకి వదలవు. ఎవరైనా ఏం చుకుంటారనా...'

నా సమాధానం చిరునవ్వే!!!!

'ప్రతీ మాటకు చిరునవ్వే సమాధానమిస్తావు' కొంపతీసి పరీక్షల్లోకూడా అంతే చేస్తావుగావట.' కొంటె కళ్ళతో. రమ...

'లేదు, పరీక్షలు బాగా రాయకపోతే యేడుస్తానుకూడా...'

'అయితే యిప్పుడు యేడవ్వూ చూడామని వుంది!' మురిసిపోతూ రమ.

ఎందుకో రమ ముఖం తీక్షణంగా చూస్తే నా కంటి కొనల్లో నీళ్ళు తిరిగేవి, చిన్నవాడిలా కంటి తడిపెట్టుకునేవాడిని!

'బలేవాడివయ్యా! కను చివరనే వుంటుంది నీ దుఃఖం! పెదవులమీదినే వుంటుంది నీ చిరునవ్వు...నీ వదృష్టవంతుడివి రఘూ...' దీర్ఘ నిట్టూర్పు విడిచేది.

మా తుది సంఘటన తలచినప్పుడల్లా శరీరమంతా వణికి నాలో నేనే కుమిలిపోతాను. ప్రపంచంనుండే దూరమౌదామనుకుంటాను. కాని, ఎందుకో మళ్ళీ బ్రతకాలనే ఆశ నాలో ప్రవేశిస్తుంది. వేసవి రోజుల్లో వెన్నెల రాత్రిలో మళ్ళీ పందిరిక్రింద చిట్టి మంచం మీద మేను వాల్చిన, నా కానాడు ఎప్పుడు నిద్రపట్టిందో నాకే తెలియదు ... చల్లని చేయి నా నుదుటిమీద తాకింది ... కళ్ళు తెరచి చూచాను...చంద్రుడు నడి రాత్రిని సూచిస్తున్నాడు.

'ఏం రమా! ఇంత రాత్రిలో వచ్చావు!!'

'పగలింత చనువుగా మాట్లాడలేనని వచ్చాను! నీకు కోపమా!''

'కోపమెందుకు...మాట్లాడు. కాని...' అంటూ దిండు సర్దుకొన్నాను.

'ఏం రఘూ! ఎవరైనా చూస్తే ఏమనుకుంటారని భయపడుతున్నావా! పరవాలేదు చూస్తే రమా రఘుల్ని చూస్తారు నా ఒకర్తేనే చూడరుగా!'

రమ నా నడుం కిరువైపులా తన చేతులు ఆనించి ప్రక్కనే కూర్చొని నా ముఖంలో ముఖం పెట్టింది. కొంతసేపు మౌనం దాల్చి నా కళ్ళలోకి చూస్తుంది.

'రఘూ!' హృదయాంతరాలనుండి ప్రేమ మిళితమైన ఆ పిలుపు ఎంతో మధురంగా వుంది...

'ఏం రమా!...' అనగలిగా మెల్లగా...

'ఒక్కమాట అంటాను కోపమా!

చంద్రుని చుట్టూ కారుమేఘాలు లేవు... నిర్మలాకాశంలో చుక్కలమధ్య జాబిలి ఎంతో చక్కగా వున్నాడు. కాని రమ ముఖ కవళికలు మాత్రం కనిపించలేదు.

'పదిసార్లు కోపమా అంటె నిజంగా కోపమొస్తుందిసుమా!' కొంటెగా అన్నాను.

(తరువాయి 23వ పేజీలో)

(18 వ పేజీ తరువాయి)

'అయితే నా మీద నీవీ అభిప్రాయం!'

ఈ ప్రశ్నకు నా గొంతు పెకలలేదు. ఏమీ చెప్పలేకపోయాను.

'ఏం రఘూ చెప్పలేవా?'

'ఏమిటో రమా...ఈ రోజు క్రొత్తగా మాట్లాడుతున్నావు!'

'క్రొత్తకాదు రఘూ ... ఎన్నాళ్లనుండో అడగాలని వుంది!!'

'అయితే కొన్నాళ్ళుపోయేకే అడుగు...'

ఆ చల్ల వెన్నెలలో తన నవ్వుకు దంతాలు కనిపించలేదు. దీర్ఘమైన వేడి నిట్టూర్పు మాత్రం వినబడింది.

'లేదు రఘూ ... ఈ రోజే అడగాలని వుంది.' ఏదో నిరాశ, మంటల్లో కనిపిస్తోంది.

'అంత తొందరగా వుందా!' నాకు తెలియని నవ్వు వచ్చి ఆగిపోయింది.

'అవును, ఎందుకో ప్రపంచంలో కొన్ని విషయాలు త్వరగా చెప్పాలని, తెలుసుకోవాలని వుంటుంది. అది ప్రకృతి చిత్రమేమో... ఏది ఎలా అయినా యీరోజు ఎందుకో నాకు తొందరగానే వుంది రఘూ!'


'........................'

'చెప్తే నన్నసహ్యించుకుంటావేమో!' అం[illegible] నావేపు చూసిందేమో గొంతుమాత్రం అలా వుంది మరి.

'రమా! అసహ్యమన్న పదాన్ని తప్ప ప్రతీ వస్తువును నేను ప్రేమిస్తాను. ప్రతీదానికి విలువనిస్తాను. నా విషయం తెలియనిదంటూ లేదుకదా. నామీద నీకెందుకింత అనుమానం వస్తుందో నాకే తెలియదు. నేను ప్రేమించని వస్తువే లేదని నీవే అంటుంటావు.

మీ వ్యవసాయాభివృద్ధికి...!

SRI LAKSHMI FOUNDRY
PATEL ROAD .... COIMBATORE.




శ్రీ లక్ష్మీ ఫౌండ్రి
పటేల్ రోడ్... ...కోయంబత్తూరు

Manufacturing 3/4 H.P. — 3 Phase Motors 960. 1450 & 2890 R.P.M. 2 H.P. to 20 H.P., —2 Phase Monoblock Sets. 1/2 H.P. to 2 H.P. — Single Phase Motors.

Dealers:—M/s. SIVARAJ ELECTRICALS, No. 53, Linghi Chetty Steet. Madras-1

Sole Agents for Eastwhile Hyderabad & Maharashtra State, M/s Vijai, Agencies Giriraj Lane, Bank Steet, Hyderabad-1

Agents for Cuddappah, Dt ;—
M/S. V.S. REDDY & Co.,
4/189, Dr. Ayyaswami Pillai St,,
CUDDAPPH (A.P.)

మర్చిపోయావా!' బలైన తన చెక్కిలిని నిమురుతూ అనగలిగాను.

'నన్ను పెళ్ళి చేసుకుంటావా!'

రమా అడిగిన యీ మాట మరువలేను. మరువలేనిదికూడా ... రమతో ఏమనాలో నాకే తెలియడములేదు. కాని ఒక్కమాట మాత్రం అనగలిగాను.

'రమా! మన వివాహము సంఘానికి యిష్టంలేదుకదూ...!

'ఏం రఘూ? మన యిద్దరి కులం ఒకటి కాదనేనా??'

'అవును రమా...' ఏడుస్తూ అనగలిగాను...

'నీవు పిరికివాడవి రఘూ...' నిట్టూర్పుతో రమ నిలబడింది.

దుఃఖంతో నా కళ్ళు మూతలుపడ్డాయి!!

తెల్లవారగానే ఎదురింటిముందు చిరునవ్వుతో రమ కనిపించలేదు. కాని నా ప్రక్క మీద ఒక కవరుమాత్రం పడివుంది.

రఘూ!!

రాత్రి నీ మనసు కష్టపెట్టానేమో క్షమించు. ఇన్నాళ్ళు నీకోసమే బ్రతికిన నాకీ ప్రపంచంలో ఎవరూ లేరు. నేనెక్కడికి వెళ్ళాలో నాకే తెలియదు. రఘూ, నిన్ను తప్ప ప్రపంచంలో నేనెవరినీ ప్రేమించలేదు, ప్రేమించనుకూడా. కాని నీవు సంఘానికి భయపడ్డావు. నీవు వివేకవంతుడివి. అందుకే సంఘానికి విలువ నిచ్చావు. నేనీ విశాల విశ్వాన్ని వదలి అనంత వాయువుల్లో లీనమై పోదామనుకున్నాను. కాని 'జీవితం జీవించటానికేకాని ప్రయోగము చేయకూడ'దనే నీ మాట నన్నింకా యీ ప్రపంచంలో మనిషిగా బ్రతకమంటోంది.

నన్ను చూడటానికి ప్రయత్నించవద్దు


సెలవు...

అభాగిని.. రమ.

రమ తొందరపడిందని నిరూపించటానికో, లేక కుల మత బేధాలున్నాయని నాలో నేను సతమత మవటానికో నేనింకా అవివాహితునిగా వున్నాను...

ఎవరైనా 'రఘూ! పెళ్ళి చేసుకోవా!' అంటే

చిరునవ్వుతో...కాదు...కన్నీళ్ళతో నా సమాధానం!!




రాము:- కృష్ణా మా నాన్న ఎప్పుడూ కారు మీద తిరుగుతూ వుంటాడు రా...!

కృష్ణా :-అయితే మీరు చాలా గొప్పవాళ్లన్న మాట!

రాము:-కాదురా! మా నాన్న కారుడ్రైవరు.

—వై. కె. మూర్తి, విజయవాడ.

* * *

భర్త:(భార్యతో) ఆ కుక్కకి నువ్వేం చేసినా ఎంత బాధపెట్టినా నువ్వు చెప్పినట్లు వినదు.

భార్య:-మహా చెక్కగా వింటుంది. కొంచెం ఓర్పు వుండాలి అంతే! మొదట్లో మీ నుంచి కూడా ఎంతో బాధపడ్డాను.

—బి. వి. శర్మ, విజయనగరం.

* * *

ఒకరు:-ఏయ్ కారును తుడిచే మిస్టర్, ఇలా రా. సినీ తార భామినీ తిలకంగారు ఉన్నారా?

సినీ తార భర్త:- మర్యాదగా మాట్లాడవయ్యా, నేనామె భర్తనని తెలుసా!

—అట్లూరి శరత్ బాబు, విజయవాడ-2.

* * *

ఒక వ్యక్తి:- ఏమండీ పొగ త్రాగరాదని బోర్డు పెట్టితిరిగదా మరి మీరే త్రాగుచున్నారే?

బస్సు కండక్టరు.- బస్సులో మరెవ్వరు లేదుగదండీ!

—కె. వి. మూర్తి, విశాఖపట్నం-2.